శనివారం, తెలంగాణ
30 ఆగస్టు 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

1


## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన త్రిబుల్ ఆర్ బాధిత రైతులు



**మునుగోడు ఆగస్టు 29 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన త్రిబుల్ ఆర్ బాధిత రైతులు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ గోపాలరెడ్డి మాట్లాడుతూ, గత టిఆర్ఎస్ ప్రభుత్వం, టిఆర్ఎస్ నాయకులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చారని అన్నారు. ఆనాటి రాజకీయ నాయకులు తప్పులు చేసి, ఏం తెలియనట్లు మీతో కలిసి ధర్నాలు చేయిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం దివిస్ తో కుమ్మకైందని అన్నారు. మీకు నాయ్యం జరగాలనేదే నా కోరిక అని మీకు మంచి రేటు ఇపించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. త్రిబుల్ ఆర్ భూముల సేకరణ ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందని ఫోన్లో అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. కొన్ని రోజుల వరకు తాత్కాలికంగా ప్రాసెస్ ను ఆపండని అధికారులకు సూచనలు చేశారు.మరొక సారి అలైన్ మెంట్ గురించి అధికారులుతో చర్చిస్తా! రేపు అసెంబ్లీలో ముఖ్యమంతి తో మాట్లాడి మీ సమస్యను తెలియజేస్తానని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది.ఒక పార్టీకి కాదు, నేను మునుగొడు ప్రజలందరికి ఎమ్మెల్యేను నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చాను రైతుల బాధలు నాకు తెలుసు అని అన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చింత సుధీర్



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం):** తెలంగాణ యువజన కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చింత సుధీర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తెలంగాణ రాష్ట్ర విభజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కృషి చేస్తానని అన్నారు. బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పడకేసిన ప్రభుత్వ పాలన



**మునుగోడు ఆగస్టు 29 (నినాదం):** గట్టుప్పల మండలం అంతంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, ప్రధాన రహదారిపై వరి నాట్లు వేసి నిరసన తెలపటం జరిగినది.అంతపేట రహదారులు వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారాయి. నీళ్లు నిలబడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని, మురుగు నీరు వెళ్ళటానికి డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉండి రోగాల బారిన పడుతున్నారు కాబట్టి నీరు నిలవకుండా చేసి రోడ్డు బాగు చేయాలని, అధికారులు స్పందించాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో, శుక్రవారం అంతంపేట గ్రామంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన అంతంపేట నుండి గట్టుప్పల్ రోడ్డు అంతంపేట నుండి శివన్నగూడం రోడ్డు బాగు చేయాలని, ప్రజలు ప్రమాద బారిన పడకుండా , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ గట్టుప్పల మండలం ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు రావుల యల్లప్ప, చిలివేరు దుర్గయ్య, మండల ఉపాధ్యక్షులు జంపాల సుధాకర్ ,కంపే దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిలు ఇడం రాజు, నాగులగాని శ్రీనివాసులు, కిసాన్ మోర్చ అధ్యక్షులు వీరమల్ల రాజు , పగిళ్ళ బిక్షం, మధగోని బిక్షం, మదగాని రాజు,అవురోజు నరసింహ, జంపాల లింగయ్య, బెలిజా శంకర్, దాసరి యాదయ్య, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి కుంకుమపూజలు



**కోదాడ,ఆగస్టు 29(నినాదం):** కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద శుక్రవారం మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. పట్టణ, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. అనంతరం గణేష్ మండపం వద్ద రావెళ్ల కృష్ణరావు మాలతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్రసాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

## యూరియా కోసం ధర్నా



**వికారాబాద్, ఆగస్టు 29(నినాదం):** యూరియా రైతులతో కలిసి బి ఆర్ ఎస్ నాయకులు శుక్రవారం జిల్లా పరిధిలోని దారూర్ లో రోడ్డుపై బైఠా ధర్నా చేశారు. యూరియా కొరతతో రైతన్నలు నెల రోజుల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉన్నదని ఈ సందర్భంగా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అందుకు నిదర్శనగా దున్నపోతు ముందుంచి రైతుల నిరసన తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను అక్రమంగా పోలీసుల చేత అరెస్టు చేయడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రజలను గాలికి వదిలేసి ప్రభుత్వం బురద రాజకీయాలకు తెరలేపుతోంది

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం) :** భారీ వర్షాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అతలాకుతలమై అవస్థలు పడుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బురద రాజకీయాలు చేయడాన్ని అసెంబ్లీ మీడియా పాయింట్ సాక్షిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను ఆదుకోవాల్సిన సమయంలో బురద రాజకీయాలు చేయడానికి కేసీఆర్ పై బి ఆర్ ఎస్ నాయకులపై బురదజల్లెందుకు, వారిని అప్రతిష్టపాలు చేసేందుకు అసెంబ్లీని వేదికగా ఈ ప్రభుత్వం వాడుకుంటుందని ఎద్దేవా చేశారు. వర్షాలు వరదల కారణంగా చాలామంది ప్రాణాలు కోల్పోయారు, ఆస్తి నష్టం జరిగింది, పాడి, పంటలు కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అండగా ఉండి భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారిని గాలికి వదిలేసిందని ప్రభుత్వ తప్పిదాన్ని ఎత్తిచూపారు.అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన ప్రభుత్వం ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. రాజకీయాలు చేయాలి కానీ ప్రజలు ఆపదలో ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వరద బీభత్సములో చిక్కుకున్న ప్రజలు మమ్మల్ని హెలికాప్టర్ ద్వారా కాపాడాలంటూ ఆర్తనాదాలు పెడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం బీహార్ ఎన్నికలకు వెళ్లేందుకు రాహుల్ గాంధీకి ప్రభుత్వ హెలికాప్టర్ పంపిస్తాడు కానీ ప్రజలను ఆదుకునేందుకు ప్రయత్నాలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవగాహన రాహిత్యం, అనుభవాలేమి కనబడుతోందని ప్రజలు ముఖ్యం కాదు, అధిష్టానమే ముఖ్యం అనే వైఖరి రేవంత్ రెడ్డి పాలన నిదర్శనంగా నిలిచిందని వాపోయారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి వర్షాలపై సమీక్షించడం మాని 2038లో జరిగే ఒలంపిక్స్ నిర్వహణపై, మూసి సుందరీకరణ పై సమీక్ష జరపడం, వర్షాలతో బాధపడుతున్న ప్రజల అవస్థలు, నష్టపరిహారంపై సమీక్షించక పోవడం ప్రభుత్వ అనాలోచిత పాలన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. వరదలతో రైతుల ఇబ్బందులు పడతున్నారు, యూరియా కోసం రైతులు రోడ్లపై పడిగా పలుకాస్తున్నారని వీటన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణమని వివరించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్



**చేవెళ్ళ ఆగస్టు 29(నినాదం):** మొయినాబాదులో ప్రభుత్వ జూనియర్ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం చేవెళ్ళ నియోజవర్గం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో వివిధ కళాశాల పాఠశాలలో ఎస్ ఎఫ్ ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మొయినాబాద్ మండల కేంద్రంలో అనేక ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నిర్వహిస్తున్నారని, రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి ప్రభుత్వ పెద్దలు మండలంలో జూనియర్ కళాశాలను రాకుండా అడ్డుకుంటున్నారని. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ విమర్శించారు. హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మొయినాబాద్ మండల కేంద్రంలో ఇప్పటికీ చాలా గ్రామాలు పేదరికంతో అల్లాడుతున్నారని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ఇప్పటి వరకు మండల పరిధిలో కనీసం ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిపేరుతో ఊదరగొడుతున్న ఎమ్మెల్యే, వత్తాసు పలుకుతున్న స్థానిక నేతలుగానీ దీనిని చిన్న విషయంగా కొట్టిపారేసే ప్రయత్నం చేయొద్దని, మొయినాబాద్ మండల పేద విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని, రాజకీయాలకతీతంగా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి తమ ఔన్నత్యాన్ని చాటుకుంటే మంచిదని అన్నారు. లేనిపక్షంలో మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండలం అధ్యక్ష కార్యదర్శులు రేష్వంత్, చరణ్ గౌడ్, విష్ణువర్ధన్, సాయిరాం, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ ధ్యాన్ చంద్ జీవితం స్ఫూర్తిదాయకం

- ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంజనేయులు



**చేవెళ్ళ ఆగస్టు 29(నినాదం):** భారతీయ క్రీడాకారులకు మేజర్ ద్యాన్ చంద్ జీవితం స్ఫూర్తిదాయకమని, చేవెళ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం చేవెళ్ళ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. భారతదేశానికి ఒలింపిక్స్‌లో తొలి బంగారు పతకం తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఒలింపిక్స్‌లో హాకీ క్రీడలో వరుసగా మూడు పతకాలు రావడానికి ముఖ్యభూమిక పోషించారని, అందుకే ఆయన జయంతిని భారతదేశం మొత్తం క్రీడాదినోత్సవంగా నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ,విద్యార్థులు ప్రతిరోజూ కనీసం ఒక గంట బహిరంగ ఆటలు శారీరక దృఢత్వ కార్యకలాపాలకు కేటాయించాలని మరియు ఒలింపిక్ విలువలైన శ్రేష్ఠత, స్నేహం గౌరవాన్ని ధైర్యం, సంకల్పం, ప్రేరణ సమానత్వం విలువలు ప్రోత్సహించే సామూహిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాయామానికి సంబంధించిన నాట్య ప్రదర్శన కార్యక్రమం చేశారు. వాలీబాల్ కో కో ఇండోర్ గేమ్స్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజాసంక్షేమ ప్రజాపాలన





- జేఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్

**జవహర్‌నగర్, ఆగస్టు 29 (నినాదం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు ప్రజల వద్దకే ప్రజాపాలనలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారం తో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందమూరి నగర్ కాలానికి చెందిన జలిగం కృష్ణ , రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన సుక్క ఇందిర కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 45,000, రూ. 22,500 రూపాయల చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందచేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ . ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల అభ్యున్నతి కొరకు నిరంతరం కృషి చేస్తున్న పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత విజయ, సరిత , నాయకులు నంగునూరు అశోక్, రాజు యాదవ్, అనిల్ ముదిరాజ్, ధనమ్మ, సుమన్, సాయి కృష్ణ, మేఘమాల, అజయ్ , సోమేష్ చారి , అనిల్, అరుణ, సూరమ్మ, దుర్గేష్, వినోద్, క్రాంతి కళాబృందం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చందనబోయిన లక్ష్మయ్యకు పరామర్శ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం) :** నల్గొండ జిల్లా త్రిపురార మండలం పెద్దదేవుల పల్లికి చెందిన దివంగత కామ్రేడ్ రావుల రాఘవయ్య సహచరుడు కామ్రేడ్ చందన బోయిన లక్ష్మయ్య అస్వస్థతకు గురై మలక్పేటలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాఘవయ్య కుమారులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అతని సోదరులు యశోద ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న చందనబోయిన లక్ష్మయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చందనబోయిన లక్ష్మయ్య త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారి క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్ళాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీ




**వికారాబాద్, ఆగస్టు 29(నినాదం):** డిస్టిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్ (దిశ)– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ పరిధిలోని అలంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయిలో క్విజ్ పోటీలకు పంపించనున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ హెచ్ఐవిపై అవగాహన పెంచుకోవడంతో పాటు మిగతా వారికి కూడా తెలియజేయాలన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు మిగతా విషయాలలో కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, ప్రధానోపాధ్యాయుడు దేవయ్య, దిశ సిపిఎం నరేందర్, సిఎస్ఓ రమేష్, ఐ సి టి సి కౌన్సిలర్ రత్నాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మంత్రి జూపల్లి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం):** చిన్నంబావి మండలం చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. శుక్రవారం వనపర్తి జిల్లా పానగల్, చిన్నంబావి మండలాల పర్యటన సందర్భంగా చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మాత్తుగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడిన మంత్రి వర్షం పడిన ప్రతిసారీ పాఠశాల భవనం కురుస్తుందని, భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్తగా మంజూరు అయి నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారని ఉపాధ్యాయులు, విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాల నిర్మాణానికి రూ.96 లక్షలు మంజూరు చేస్తే గత నాలుగు సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టును వెంటనే రద్దు చేసి కొత్తగా టెండర్ పిలవాలని పంచాయతీ రాజ్ ఎస్.ఈ కి ఫోన్ ద్వారా ఆదేశించారు.రేపే కొత్తగా టెండరు పిలిచి అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఇప్పటికే మంజూరు అయిన రూ.96 లక్షల నిధులకు అదనంగా మరో రూ.50 లక్షలు ఇప్పుడే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు అన్ని మౌలిక వసతులతో నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉన్నారు

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

### శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ళ ఆగస్టు 29(నినాదం):** సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి పథకాలు నిరుపేదలకు వరమని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో చేవెళ్ల నియోజకవర్గ లబ్ధిదారులకు లక్ష్మి సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. చేవెళ్ళ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 11,01,276/- (రూపాయలు పదకొండులక్షల ఒకవెయ్యి రెండువందలడెబ్బైఆరు)లి విలువ గల 11 కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.అనంతరం చేవెళ్ల, మొయినాబాద్,శంకర్ పల్లి షాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన మొత్తం 28,89,500/- రూపాయలు ఇరవైఎనిమిదిలక్షల ఎనభైతొమ్మిదివేల ఐదువందలు) విలువ గల 66 చీఫ్ మిస్టర్ రిలీఫ్ ఫండ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆఫీస్ తరలింపునకు యత్నాలు



**అల్వాల్, ఆగస్టు 29 ( నినాదం):** అల్వాల్ తాసిల్దార్ కార్యాలయాన్ని ఫాదర్ బాలయ్య నగర్ లోని లయోలా పబ్లిక్ స్కూల్ లోకి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే మన్నంపల్లి హనుమంతరావు చెరువుతో ఈ ఏర్పాట్లు కృషి చేస్తున్నట్లు అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ తరలింపు తో ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు.

# మేడారం మహాజాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

**నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా పనులు ఉండాలి**
**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**
**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి, (నినాదం):** జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న మేడారం మహా జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం సాయంత్రం రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారంలోని ఐటిడిఏ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి పూజారులు, వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ రీ డెవలప్ మెంట్ ప్లాన్ ను ఆర్కియాలజిస్ట్, వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనులు ఏ ఏ దశలో ఉన్నయో వివరాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం శాశ్వత అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర లోపు మొదటి విడత పనులను పూర్తి చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం విస్తరణ గోవిందరాజు, పగిడిద్ద రాజుల గద్దెల స్థలం మార్పులు క్యూ లైన్ ల విస్తరణ నూతన మీడియా పాయింట్ భవనం ముఖ్యమంత్రి అతిథి భవనం పూజారుల వసతి భవనం తదితర నిర్మాణాలకు త్వరిత గతిన టెండర్లు పూర్తి చేయాలన్నారు. భక్తులకు సులువైన దర్శనం కలిగే విధంగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వందల సంవత్సరాల నిలిచేలా గిరిజన దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**వెల్గటూర్,ఆగస్ట్29(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండలంలోని పాశిగామ హరిత హెూటల్ ప్రాంతాన్ని త్వరలోని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి తో కలిసి పాశిగామ బోర్ల లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.ఈ ప్రాంతంలోని సుమారు యాభై ఎకరాల స్థలంలో డీఈడి,బీఈడి,కళాశాలతో పాటు న్యాయ కళాశాల(లా కాలేజ్),ఇంటిగ్రేటెడ్ డిగ్రీ,పారా మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు రూపొందిస్తునట్టు,సుమారు మూడు వేల మంది విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కలిగించేలా కళాశాల నిర్మాణం వంటివి చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.వీటి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ప్రతిపాదనలు చేయనున్నట్టు.. వీటి నిర్మాణ నిధుల కోసం ఎస్సీ వెల్ఫేర్ శాఖ నుండి 200 కోట్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు అలుపెరుగని కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,తహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో కృపాకర్,ఇతర సిబ్బంది నాయకులు వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలేందర్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

# తప్పులు లేని జాబితాకు పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం) :** గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఆగస్టు 28న గ్రామ పంచాయతీల వారిగా ఎలక్ట్రాల్ రోల్ విడుదల చేసిన నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ముసాయిదా ఓటరు జాబితా, వార్డుల వివరాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రకటించడం జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలో కానీ, వార్డుల విషయంలో కానీ, పోలింగ్ కేంద్రాల విషయంలో ఏమైనా అవాంతరాలు ఉంటే మండల అభివృద్ధి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరి చేయించుకోవాలని సూచించారు.ఆగస్టు 30 న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే పరిష్కరించుకోవాలని కోరారు. స్పందించిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రకటించిన ఓటరు జాబితాలో మరణించిన వారి పేర్లు జాబితాలో ఉన్నాయని వాటిని తొలగించాలని సూచించారు. స్పందించిన కలెక్టర్ గ్రామ పంచాయతీ వారిగా,మండలం వారిగా గుర్తించిన పేర్ల వివరాలు ఎంపీడీఓలకు ఇవ్వాల్సిందిగా సూచించారు.వార్డుల విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఎంపీడీఓ ల దృష్టికి తీసుకువెళ్లాలని తెలియచేశారు. అదనకు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డి.పి.ఓ రఘునాథ్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు



## సర్వాయి పాపన్న సేవా పురస్కారం అందుకున్న గండి రంజిత్ కుమార్ గౌడ్

**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం) :** సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ అవార్డును అందుకున్నారు. నిత్యం గీతా కార్మికుల సమస్య కోసం పోరాటం చేస్తూ గీత కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తూ కార్మికులను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న రంజిత్ గౌడ్ కు ఈ అవార్డును అందజేయడం జరిగింది. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

## రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడిగా
# పాక రమేష్ నియామకం



**హుస్నాబాద్ అక్కన్నపేట్, ఆగస్టు 29 (నినాదం) :** అక్కన్నపేట మండల కేంద్రంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల నూతన రేషన్ డీలర్ల కమిటీ ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో భాగంగా మండల అధ్యక్షులుగా పాక రమేష్, ప్రధాన కార్యదర్శిగా బైరగోని రాజు, ఉపాధ్యక్షుడు బంటు బాలరాజు, కోశాధికారిగా సమ్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికల కృషి చేసిన ప్రతి ఒక్క డీలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ డీలర్ సమస్యపైన ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ నేతల నిరసన

**అభివృద్ధిపై కమిషనర్ అనుచిత వ్యాఖ్యలు**
**డబ్బులు ఇవ్వండి అభివృద్ధి చేస్తాం అనడం సరికాదు**
**బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం) :** జమ్మికుంట పట్టణ ఆకుతో కొరకు బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు గత మూడు నెలలుగా మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని వివిధ రూపాల్లో నిరసన తెలిపిన మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు పట్టణ అభివృద్ధి పై వివిధ రకాలుగా సమాచారం అందించినప్పటికీ స్పందించలేదని గురువారం ఉదయం రెండు గంటల వర్షానికి అంబేద్కర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలలో కొన్ని ఇళ్ళలోకి వరదనీరు చేరుతుంటే వరద ముంపు భాదితులు ఫోన్ చేసిన కమిషనర్ లిఫ్ట్ చేయలేదని, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు దృష్టికి భాదితులు తీసుకురాగా, స్పందించి కమిషనర్ కి ఫోన్ చేస్తే స్పందించలేదని తెలిపారు.వరద ముంపు భాదితులు పెట్టిన వీడియోలు వివిధ ప్రెస్ గ్రూపులో కొలకాని రాజు పోస్ట్ చేయగా, ఆ వీడియో చూసిన కమిషనర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కి ఫోన్ చేసి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ, నువ్వు డబ్బులు ఇవ్వు అభివృద్ధి చేస్తా అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కమిషనర్ బయటకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరానికి ముందే రెండు సంవత్సరాల పన్ను వసూలు చేసి రాష్ట్రంలోనే పన్ను వసూలు లో మొదటి స్థానంలో నిలిచిందని, మూడు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకున్న అని గొప్పలు చెప్పుకొంటున్న కమిషనర్ గారు, ఈ మూడు నెలలుగా ఒక్క రూపాయి కేటాయించి కొత్తగా కాలువలు నిర్మించ లేరా, వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా, లేక కమిషన్లు వచ్చే పనులే చేస్తారా అని నిలదీసారు, నిన్న మీరు ఫోన్ లో డబ్బులు ఇవ్వు పనులు చేస్తా అని అడగడం, నువ్వు అధికారివా, లేకా రాజకీయ నాయకుడివా అని ఎద్దేవా చేశారు, నీకు అభివృద్ధి పనులు కావాలంటే ఆఫీసులో కూర్చోవడం కాదు, ప్రభుత్వం దృష్టి కి తీసుకు పోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్న గారిని కలిసి నిధులు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఇంకా ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మీ, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, విజిగిరి రవిందర్, శ్రీవర్తి ప్రవీణ్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్‌లో ఘనంగా కుంకుమ పూజ మహోత్సవం



**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం) :** కుంకుమ పూజ ద్వారా మహిళలకు సౌభాగ్యం కలగడంతో పాటు కుటుంబంలో ఆనందం చోటు చేసుకుంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో శ్రీ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజున సాయంకాలం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైనటువంటి కుంకుమ పూజ మహోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తన తల్లి అయినటువంటి పార్వతి దేవి లో ఒడిలో వేడుకలను జరుపుకుంటూ తన తల్లికి ఇష్టమైనటువంటి కుంకుమ పూజను సైతం స్వామివారి సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.కుంకుమ పూజ వలన కుటుంబంలో అష్టైశ్వర్యాలతో పాటు విజయాలు సిద్ధిస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారులి కుంకుమ పూజ వలన మహిళల మధ్య మంచి సంబంధాలు ఏర్పడతాయని, ప్రేమ ఆప్యాయతలను పెంపొందిస్తాయని చెప్పారు విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాల ఆరంభం నాటి నుండి స్వామివారికి ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని ఆనందోత్సవాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఒక గొప్ప ఆనమయితిగా వస్తున్నదని ఆ ఆనమయితికి ఎటువంటి ఆటకం లేకుండా ఈ సంవత్సరం సైతం కుంకుమ పూజ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా మరియు వేడుకగా నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.కుంకుమ పూజలో భాగంగా శ్రీ లలితా మాత సహస్రనామ పారాయణం చేశారు మరియు మహాలక్ష్మి అష్టోత్తరంతో కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించారు. ప్రాంగణాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మహిళలందరికీ టిఫిన్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియాను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

**ప్రతి రైతుకు సమానంగా యూరియా అందేలా అధికారుల చర్యలు**
**యూరియా బ్లాక్ మార్కెటింగ్ జరిగితే కఠిన చర్యలు**
**నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**








**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం)** నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియాను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్ప వని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని బిజినపల్లి, తాడూరు, నాగర్ కర్నూల్, తెలకపల్లి, తిమ్మాజిపేట మండలాల పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, సింగిల్ విండో సీఈఓ లు, వ్యవసాయ ఎరువుల విక్రయ డీలర్లు లతో నియోజకవర్గంలో యూరియా సరఫరా పై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రైతులందరికీ యూరియా పంపిణీ సరఫరాను ప్రతి ఒక్కరికి అందేలా అన్ని మండలాల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉంచేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్ డీలర్లు రైతులకు యూరియా తోపాటు అదనంగా ఇతర క్రిమిసంహారక మందులను అందజేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతు వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదే తరహాలో క్షేత్రస్థాయిలో అధికారులు డీలర్లు తప్పనిసరిగా స్టాక్ అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ యూరియాను బ్లాకుల్లో అమ్మకుండా, ఎక్కడైనా బ్లాక్లో అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాకు చేస్తున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అదే స్థాయిలో క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఎరువుల డీలర్లు రైతులకు అవసరమైన మేరకు యూరియా నందించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు, యూరియా తోపాటు ఇతర ఎరువులను రైతులకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ప్రస్తుతం 120 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, నేటి రాత్రి వరకు మరో 100 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు కలెక్టరి సందర్భంగా తెలిపారు. యూరియా సరఫరా చేసేటప్పుడు ప్రతి రైతు యొక్క పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, రైతు పాస్ బుక్ ఆధారంగానే యూరియాను, ప్రతి రైతుకు రోజుకు రెండు బస్తాల కంటే అదనంగా అందజేయరాదని తెలిపారు. జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని సూచించారు. ఎకరానికి కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం తనిఖీ చేసిన తర్వాతే ఇవ్వాలని అదనంగా ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. రైతులు ఎక్కువమంది వచ్చి లైన్లో ఉంటే వారికి మొదటిసారి ఎంత ఇచ్చారు అనే వివరాలను చెక్ చేయాలని సూచించారు. ఏఈవోలు దగ్గర ఉండి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,తాడూరు పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి ,నాగర్ కర్నూల్ పిఎసిఎస్ చైర్మన్ బండారు శ్రీనివాస్ రెడ్డి తెలకపల్లి పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ నియోజకవర్గం వ్యవసాయ అధికారి పూర్ణచందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు
# ప్రజలకు వివరించాలి

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు. శుక్రవారం గోపాల్ పేట మండల కేంద్రంలో గోపాల్ పేట, రేవల్లి, ఏదుల మండలాల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని, ఇప్పటికే కొన్ని పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంద సత్యశీలారెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు